రాజిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి అశ్రు నివాళి

ఉప్పల్, మే 9 : ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. హబ్సిగూడలోని నివాసం నుంచి చీర్యాలలోని వ్యవసాయ క్షేత్రం వరకు అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి పార్థివ దేహానికి స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజ నర్సింహ, రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్సీ మల్లేశం, నాయకులు వీరేందర్, తదితరులునివాళులర్పించినవారిలో ఉన్నారు.

పేటీఎం నుంచి లోన్ ఇప్పిస్తానంటూ టోకరా

వెంగళరావునగర్, మే 9 : పేటీఎం నుంచి లోన్ ఇప్పిస్తానని నమ్మించి రూ.60 వేలు కాజేసిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన కె.రాకేశ్‌కుమార్‌కు అక్కడే ఇస్త్రీ షాపు ఉంది. ఈ నెల 1న గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తాను పేటీఎం డిస్ట్రిబ్యూటర్‌నంటూ పరిచయం చేసుకున్నాడు. దీంతో రాకేశ్ తనకు రూ.5 లక్షలు రుణం కావాలని కోరగా.. ఇప్పిస్తానని నమ్మబలికాడు. దానికి రూ.5 వేలు ప్రాసెసింగ్ ఫీజుగా ఇవ్వాలని చెప్పడంతో వెంటనే రాకేశ్ అతనికి రూ.5 వేలు పంపించాడు. తిరిగి ఈనెల 4న షాపు వద్దకు వచ్చి మీకు పేటీఎం ద్వారా రూ.5 లక్షలు రుణం మంజూరైందని.. ఇందుకు రూ.70 వేలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పాడు. వెంటనే రాకేశ్ ఫోన్ తీసుకుని అతని ఖాతా నుంచి రూ.55 వేలను మరో అకౌంట్‌కు బదిలీ చేసుకుని అక్కడ నుంచి జారుకున్నాడు. అయితే తన అకౌంట్లోకి లోన్ డబ్బు రాలేదని తెలుసుకుని.. అతడి గురించి ఆరా తీయగా అమీర్‌పేట్‌లో ఉంటున్నట్లు తెలుసుకున్నాడు. అక్కడికి వెళ్లి విచారించగా అతని పేరు పుజైల్ అహ్మద్ షరీఫ్ అని, అక్కడి నుంచి గదిని ఖాళీ చేసినట్లు తెలుసుకున్నాడు. అనంతరం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చందానగర్‌లో భారీ అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్‌తో సెంట్రో ఫుట్‌వేర్‌లో చెలరేగిన మంటలు
- పక్కనే ఉన్న ఆర్కే సిల్క్స్, ఫర్టిలిటీ హాస్పిటల్‌లకు వ్యాపించిన వైనం..
- భారీగా ఆస్తి నష్టం

కొండాపూర్, మే 9 : చందానగర్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ప్రమాదంలో రెండు షాపింగ్ భవనాలు పూర్తిగా అగ్నికి ఆహుతవ్వగా, పక్కనే ఉన్న హాస్పిటల్ పాక్షికంగా దగ్ధమైంది. అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చందానగర్ సర్కిల్ – 21 పరిధిలోని చందానగర్‌లో ఉన్న సెంట్రో ఫుట్‌వేర్ షాపింగ్ భవనం నేమ్‌బోర్డులో శుక్రవారం సాయంత్రం తలెత్తిన షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు భవనంలోకి చేరడంతో అప్రమత్తమైన సిబ్బంది.. వెంటనే బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని పోలీస్, ఫైర్ అధికారులకు అందజేశారు. సెంట్రోలో భారీ మొత్తంలో ఫుట్‌వేర్ నిల్వలు ఉండడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతూ, పక్కనే ఉన్న ఆర్కే సిల్క్స్ షాపింగ్ మాల్‌కు సైతం అంటుకున్నాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతూ సెంట్రో, ఆర్కే సిల్క్స్ భవనాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. మంటలు అంతకంతకు పెరుగుతుండడంతో సెంట్రో భవనానికి మరో పక్కన ఉన్న ఉంబు ఫర్టిలిటీ దవాఖానకు మంటలు అంటుకున్నాయి. అప్పటికే ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేస్తుండగా.. దవాఖాన బయట వైపు ఉన్న ఏసీలు, ఇతర సామగ్రి పాక్షికంగా దగ్ధమయ్యాయి. హాస్పిటల్ యాజమాన్యం అందులో ఉన్న రోగులను, సిబ్బందిని బయటికి తరలించారు. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు.

చందానగర్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో దగ్ధమవుతున్న షాపింగ్ భవనాలు

రెండోసారి అగ్నిప్రమాదం..

చందానగర్‌లోని సెంట్రో భవనంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం రెండవ సారి. గతంలో 2016లో సైతం భారీ ఎత్తున అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో భవనం పూర్తిగా దగ్ధమైంది. భవనం స్లాబ్స్ తో పాటు పిల్లర్లు సైతం బలహీన పడినట్లు అధికారులు వెల్లడించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఫైర్ అధికారులను మేనేజ్ చేసి అదే బిల్డింగ్‌ను పునరుద్ధరించి మరోసారి సెంట్రో ఫుట్‌వేర్ షాప్‌నే కొనసాగించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సైతం చూసి చూడనట్టుగా వ్యవహరించడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ఆరోపిస్తున్నారు.

ఫైర్ సేఫ్టీ జీరో...

హైవేపై ఉన్న షాపింగ్‌మాల్‌లో సైతం ఫైర్ సేఫ్టీ లేకపోవడంతో అధికారులు అవాక్కయ్యారు. నామమాత్రంగానే ఫైర్ పైపులను బిగించి ఉంచారని, ప్రమాదం జరుగుతుంటే ఫైర్ సేఫ్టీ ఆన్ కాకపోవడంపై ప్రశ్నించగా నామమాత్రంగానే ఉన్నాయని బదులిచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన అన్ని భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఉంటే ఇంత మొత్తంలో నష్టం జరిగి ఉండేది కాదని ఫైర్ అధికారులతో పాటు స్థానికులు వాపోతున్నారు.

ఆలస్యంగా చేరుకున్న ఫైర్ ఇంజన్లు...

హైవేపై ఉన్న భారీ భవనంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెంది, పక్కనే ఉన్న మరో భవనాలకు సైతం అంటుకుంటున్నా ఫైర్ ఇంజన్లు మాత్రం ఆలస్యంగా వచ్చాయి. వచ్చిన వాటిలో సరిపడా నీళ్లు లేకపోవడంతో మంటలను అదుపు చేయడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. జీహెచ్ఎంసీ ట్యాంకర్ల ద్వారా మంచినీటిని తెప్పించి ఫైర్ ఇంజన్ల ద్వారా మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఆలస్యంగా చేరుకున్న బాహుబలి ఫైర్ ఇంజన్ (బ్రాంటో లిఫ్ట్), పదుల సంఖ్యలో ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించినట్లు ఫైర్ అధికారులు పేర్కొన్నారు.

భారీగా ట్రాఫిక్ జామ్...

చందానగర్ ప్రధాన రహదారిపై చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంతో రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కనీసం ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకునే వీలు లేకుండా వాహనాలు కిలోమీటర్ మేరా నిలిచిపోయాయి. ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో గుమిగూడడంతో పోలీసులు లాఠీచార్జి చేసి అక్కడి నుంచి వెళ్లగొట్టారు.

హైకోర్టులో మాక్ డ్రిల్

చార్మినార్, మే 9: అత్యవసర సమయాల్లో వ్యవహరించాల్సిన అంశాలపై అగ్నిమాపక అధికారులు ప్రయోగాత్మకంగా నిర్వహించి అవగాహన కల్పించారు. హైకోర్టులో శుక్రవారం అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైకోర్టు భవనంలో కృత్రిమ ప్రమాదాన్ని సృష్టించారు. వాటిని అదుపు చేయడానికి తీసుకున్న చర్యలు, స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సిబ్బందికి తమ ప్రదర్శన ద్వారా చూపించారు. మంటలను ఆర్పడం, ప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచనలతో చేపట్టినట్లు అగ్నిమాపక జిల్లా అధికారి వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిజిస్ట్రార్ రమేశ్, హైకోర్టు ఎస్‌పీఎఫ్ కమాండెంట్ అన్వర్ పాషా, కమాండెంట్లు బాబు రెడ్డి, శ్రీనివాస్, హైకోర్టు అగ్నిమాపక అధికారి భాను ప్రతాప్ పాల్గొన్నారు.

కేర్ టేకర్‌గా వచ్చి.. డబ్బు కాజేసి..

వెంగళరావునగర్, మే 9 : కేర్ టేకర్‌గా వచ్చిన ఓ వ్యక్తి.. రోగి ఫోన్‌తో డబ్బును బదిలీ చేసుకున్నాడు. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్ కాలనీకు చెందిన పి.హిమబిందు తండ్రి అనారోగ్యంతో మంచాన పడ్డారు. దీంతో అతని బాగోగులు చూసుకోడానికి గూగుల్‌లో కేర్ టేకర్ కోసం సెర్చ్ చేసి..కార్తికేయ అంజన్న హోం కేర్ సర్వీసెస్‌ను సంప్రదించింది. వారు నెలకు రూ.22,000 జీతంపై రవి అనే వ్యక్తిని నియమించారు. ఈ నెల 7న ఇంటి నుంచి బయటకు వెళ్తున్నానని చెప్పిన రవి తిరిగి రాలేదు. అయితే ఇంట్లో ఉన్న ఖరీదైన మొబైల్ ఫోన్‌ను కాజేసిన రవి.. మరో మొబైల్ పెట్టినట్లు గుర్తించిన హిమబిందు.. ఈ విషయాన్ని కార్తికేయ అంజన్న హోం కేర్ సర్వీసెస్‌కు చెప్పారు. రవి మరో నంబర్ ఇవ్వడంతో అతనికి ఫోన్ చేశారు. ఇప్పుడే వస్తానని చెప్పి ఆ నంబర్‌ను బ్లాక్ చేశాడు. అంతే కాకుండా వారి అకౌంట్ నుంచి ఫోన్ ద్వారా రూ.63,326 ను మరో అకౌంట్‌కు బదిలీ చేసుకున్నట్లు హిమ బిందు గుర్తించింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా..కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కరెంట్ బిల్లు పెండింగ్ ఉందంటూ.. 2.01 లక్షలు కాజేశారు

సిటీబ్యూరో, మే 9 (నమస్తే తెలంగాణ): పోయిన నెల రూ.7ల కరెంట్ బిల్లు పెండింగ్‌లో ఉందంటూ బెదిరించి ఓ ప్రైవేట్ ఉద్యోగి నుంచి సైబర్‌నేరగాళ్లు రూ. 2.01 లక్షలు కాజేశారు. ఏఎస్‌రావునగర్‌కు చెందిన బాధితుడికి ఈ నెల 6న తాము విద్యుత్ శాఖ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీది ఎలక్ట్రిసిటీ బిల్లు గత నెలకు సంబంధించింది రూ. 7లు పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఆ తరువాత వాట్సాప్‌కు మెసేజ్ పెట్టి మీ పెండింగ్ సెటిల్ చేసుకోకపోతే రాత్రి 7.30 గంటల వరకు కరెంట్ కట్ అవుతుందంటూ సూచన చేశారు. మీరు ఆన్‌లైన్‌లో కూడా ఆ బిల్లు సెటిల్ చేసుకోవచ్చంటూ ఏపీకే ఫైల్‌ను పంపించారు. ఆ ఫైల్‌ను క్లిక్ చేయగానే అందులో తెలంగాణ విద్యుత్ శాఖ వెబ్ పేజీ అని రాసి ఉంది. అందులోకి వెళ్లి తన బ్యాంకు వివరాలు పొందు పరిచి రూ. 7 తన నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించాడు. అయితే ఏపీకే ఫైల్‌లో తమ సొంత ఇంటర్‌ఫేస్‌ను సైబర్‌నేరగాళ్లు పంపించడంతో అతడు చేసిన నెట్ బ్యాంకింగ్‌కు సంబంధించిన వివరాలన్నీ సైబర్‌నేరగాళ్లకు తెలిసిపోయాయి. దీంతో వెంటనే ఆ ఖాతాలో నుంచి రూ. 2,01,378 ఖాళీ అయ్యాయి. తాను ఓటీపీ కూడా షేర్ చేయకుండానే ఖాతాలో నుంచి నగదు మాయమయ్యిందంటూ బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పెండ్లి సంబంధం పేరుతో మోసం

యువతితో పాటు మరొకరిపై కేసు

బంజారాహిల్స్, మే 9: పెండ్లి సంబంధం పేరుతో యువతిని పరిచయం చేసిన స్నేహితుడు.. అమెతో కలిసి రకరకాల కారణాలు చెప్పి డబ్బులు లాగి మోసం చేశాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని కోనసీమ జిల్లా రాజోలు మండలానికి చెందిన నానీ కుమార్(42)కు అదే గ్రామానికి చెందిన పసుపులేటి తాతా శ్రీనివాస్ స్నేహితుడు. శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్న నానీకుమార్ తనకు సరైన పెండ్లి సంబంధాలు రావడం లేదంటూ స్నేహితుడు శ్రీనివాస్‌కు చెప్పాడు. దీంతో తనకు ఫ్యామిలీ ఫ్రెండ్‌గా ఉన్న గెడ్డం శ్రావణి మణికొండలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తోందని, ఆమెను పరిచయం చేసి పెండ్లికి ఒప్పిస్తానని శ్రీనివాస్ నమ్మబలికాడు. కొన్నిరోజుల తర్వాత శ్రావణి ఫోన్ నంబర్ ఇవ్వడంతో నానీకుమార్ చాటింగ్ ప్రారంభించాడు. ఇద్దరం కలిసి మాట్లాడుకుందామంటూ కోరడంతో సాకులు చెప్పి తప్పించుకుంది.చాటింగ్ ద్వారానే స్నేహాన్ని కొనసాగిద్దామని.. త్వరలోనే పెండ్లి ఏర్పాట్లు చేసుకుందామని నమ్మబలికింది. తన తల్లిదండ్రులకు బాగాలేదని.. వారి వైద్యం కోసం సాయం చేస్తే తిరిగి డబ్బులు ఇస్తానని శ్రావణి కోరడంతో ఆమె సూచించిన పలు అకౌంట్లకు సుమారు రూ.10 లక్షలు పంపాడు. అయితే కొన్ని రోజులుగా నానికుమార్ మెసేజ్‌లకు శ్రావణి, శ్రీనివాస్‌లు ఇద్దరూ స్పందించకపోవడంతో మోసం చేశారని భావించిన బాధితుడు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి

వెంగళరావునగర్, మే 9 : రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి చెందాడు. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగి సంజయ్ రావు(77) హెల్త్ చెకప్ కోసం మోండా మార్కెట్‌లోని మిలటరీ హాస్పిటల్‌కు బయలు దేరారు. ఎస్ఆర్ నగర్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద బైక్ యూటర్న్ తీసుకుంటుండగా.. మరో ద్విచక్ర వాహనం వేగంగా రావడంతో సంజయ్ రావు బ్రేక్ వేశారు. దీంతో అదుపు తప్పి కింద పడిపోయారు. అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో సమీపంలోని ఓ ప్రైవేటు దవాఖానాకు తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు సంజయ్ కుమారుడు చంద్రమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐకార్‌కు భూసార పరీక్షలు జరిపే యంత్రాన్ని విరాళంగా ఇచ్చిన పతంజలి

సిటీబ్యూరో, మే 9 (నమస్తే తెలంగాణ): రైతులకు ఎంతో ఉపయోగపడే భూసార పరీక్షలు నిర్వహించే 'డాక్టర్ కా డాక్టర్' యంత్రాన్ని పతంజలి సంస్థ సెంట్రల్ సాయిల్ సాలినిటి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఐకార్)కు విరాళంగా అందచేసింది. ఈ సందర్భంగా భరువా అగ్రి సైన్స్ ఎండి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈ యంత్రం ద్వారా భూమిలోని 12రకాల క్లిష్టమైన అంశాలను పరీక్షించవచ్చని తెలిపారు. భూమిలో ఉన్న ప్రాథమిక న్యూటియన్సైన నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం, సెకండరీ న్యూట్రియన్స్ బోరాన్, ఐరన్, కాపర్, మాంగనీస్ వంటి వాటిని గుర్తించవచ్చన్నారు. ఐకార్ డైరెక్టర్ డా.రాజేంద్రకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. డాక్టర్ కా డాక్టర్ అనే యంత్రం రైతుల పాలిట వెలకట్టలేనిదని, భూమి నాణ్యత తెలుసుకోవడంలో ఐకార్‌కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

20.6కిలోల గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, మే 9 (నమస్తే తెలంగాణ): గంజాయి రవాణా చేస్తున్న ఒక పాత నేరస్తుడిని ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి రూ.10లక్షల విలువ చేసే 20.6కిలోల గంజాయితో పాటు కారు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం.. మహారాష్ట్ర ఔరంగాబాద్‌కు చెందిన జలీలుద్దీన్ సిద్ధిఖీ అహ్మమద్ హుస్సేన్ మెషిన్ ఆపరేటర్. వచ్చే జీతం సరిపోవడంతో ఉద్యోగం చేస్తూనే సైడ్ బిజినెస్‌గా వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతూ 2023లో అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఆబ్కారీ పోలీసులకు పట్టుపడ్డాడు. ఆ కేసులో జైలు శిక్ష అనుభవించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలో ఏపీలోని సీలేరులో లక్ష్మీబాయి అనే మహిళ వద్ద 20.6 కేజీల గంజాయి కొనుగోలు చేసి, అక్కడి నుంచి నగరం మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు సంగారెడ్డి పోతురెడ్డిపల్లిలో నిందితుడు ప్రయాణిస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. దీంతో నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి రూ.10లక్షల విలువ చేసే 20.6కిలోల గంజాయితో పాటు కారు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయించిన లక్ష్మీబాయి, కృష్ణలపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఆబ్కారీ అధికారులు వెల్లడించారు. కేసును తదుపరి విచారణ నిమిత్తం సంగారెడ్డి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయితో ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు

పంజాగుట్టలో ట్రాఫిక్ జామ్..

నగరంలో ప్రధాన కూడలిలో ఒకటైన పంజాగుట్ట చౌరస్తాలో శుక్రవారం భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో ఒకవైపు ఉక్కపోత, మరోవైపు వాహననాల పొగతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552.
NT-336465

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578.
NT-325311

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745.
NT-325253

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-336360

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Approved విల్లా ప్లాట్లలో నెలకు 12,000/- రూపాయల EMI కట్టి, 50 నెలల్లో ప్లాట్‌ను మీ సొంతం చేసుకోండి... Ph: 6304274859.
NT-325315

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683.
NT-330891

★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826.
NT-336365

★13,499/- కే గల HMDA అప్రూవ్డ్ కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కలెక్టరేట్ TCS ఏరోస్పేస్ దగ్గరలో న్యూ వెంచర్‌లో ప్లాట్లు Bank లోన్ avail. 8309376230.
NT-343023

LAND FOR SALE

★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు). షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792.
NT-336494

★LAND FOR SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda, one Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide Green Field Road to upcoming 4th City. Ph: 9618537642.
NT-343215

FLAT FOR SALE

★2 Bed Room Flat for Sale immediately for Sale 2 Bed Room well full Furnished Flat, 2 Bed Room, Hall, Kichen Flat for Sale, 1312 Sft., North Facing at Vista Castle, NJR & KLR Nagar, Medchal Village, Hyderabad. No Loan, Clear Property, Contact: Nalin Mehta: 9347584510.
NT-343025

LEASE / SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295.
NT-336482

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747.
NT-330862

WANTED

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883.
NT-325306

SERVICES REQUIRED

★Sincere and Dynamic Advocate Services are Required who knows and Argues before Double Bench High Court of Telangana pertaining to Section 22 of Maintenance and Welfare of Senior Citizens Act, 2007 and Section 20 of Telangana Senior Citizens Rules, 2011. If interested Contact: 9581454578.
NT-343019

CHANGE OF NAME

★I, "NALLABALLE VENKATA MURALIDHARA RAO", have Changed My Name as "NALLABALLE VENKATA MURALIDHAR RAO" and I have Changed My Spouse (Wife) Name from "PADMAJA VENKATA MURALIDHARA RAO" NALLABALLE to "NALLABALLE PADMAJA" with her consent. We both are Residents of H.No. 1-2-597/28, Flat No. 201, GVS Towers, Opp. Indira Park, Gagan Mahal, Himayat Nagar, Hyderabad-500 029, Telangana State. This is for future purpose.
NT-343152

★I, MADASU LAXMAIAH, S/o. Madasu Narayana, R/o. H.No. 1-63, Uppalancha (V), Shaligouraram Mandal, Nalgonda District, TG, have My Son's Name is wrongly entered as MADASU ROHITH. But, correct Name is MADASU RUDRANSH for all future purpose.
NT-336496

★I, MUKESH SARKAR, R/o. Flat No. 201, Plot No. 657, KSR Godavari Homes, Street No. 21, HMT Swarnapuri Colony, Miyapur-500 049, Rangareddy Dist., TG, has Changed My Name from MUKESH SARKAR to MUKESH KUMAR SARKAR henceforth in called same as above for purposes.
NT-343216

★I, SULTHANPUR RAGHAVENDER, S/o. Sulthanpur Venkataiah, R/o. H.No. 9-45/12, Plot No. 12, Balaji Nagar Colony, Beeramguda, Ameenpur (M), Sangareddy Dist., T.G. In My Passport my Surname, Father & Mother's Names are incorrectly mentioned as SULTHANPURAM. My correct Surname is SULTHANPUR as per Aadhar Card & In My Passport my wife Name mentioned as LAHARI VATANALA SULTHANPURAM her correct Name is SRAVANI SULTHANPUR as per her Passport.
NT-325324

LOST

★I, Smt. SITA AGARWAL, W/o. Rishi Kumar Agarwal, R/o. 5-70/13/27, Plot No. 2, Surya Nagar Colony, Old Alwal, Alwal (M), Medchal-Malkajgiri Dist., Telangana-500 010, have Lost My Original Sale Deed Document No. 1161/1997, SRO Vallabhnagar, while shifting house from Alwal to Surya Nagar Colony. If anybody found, please Call: 8885644565.
NT-336367

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205